మార్చిలో సీయూఈటీ ఎగ్జామ్స్

- 11 నుంచి 28 వరకు నిర్వహణ
- జనవరి 24 వరకు దరఖాస్తులు
- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్టీఏ

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ) పీజీ –2024 షెడ్యూల్ విడుదలైంది. సీయూఈటీ ప్రవేశ పరీక్షలను 2024 మార్చి 11 నుంచి 28 వరకు నిర్వహిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వెల్లడించింది. వచ్చే ఏడాది జనవరి 24 రాత్రి 11: 50 గంటల వరకు పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. దేశవ్యాప్తంగా 195 సెంట్రల్, స్టేట్, ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీల్లోని పీజీ కోర్సుల్లోని సీట్లను సీయూఈటీ ర్యాంకు ద్వారా భర్తీచేస్తారు. వివరాలకు https://nta.ac.in, https://pgcuet.samarth.ac.in వెబ్‌సైట్లను సంప్రదించాలని ఎన్టీఏ వర్గాలు సూచించాయి.

సీయూఈటీ పీజీలో మార్పులివే..

- గతేడాది సీయూఈటీ –పీజీ పరీక్షను రెండు గంటల పాటు నిర్వహించగా, ఇప్పుడు 1 : 45 గంటలకు కుదించారు.
- పరీక్షలో మొత్తం ప్రశ్నల సంఖ్యను 100 నుంచి 75కి తగ్గించారు.
- ఒక్కో సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పుడు సమాధానానికి ఒక మార్కు కోత విధిస్తారు.

సీయూఈటీ షెడ్యూల్	తేదీలు (2024లో)
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువు	జనవరి 24 వరకు
ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు గడువు	జనవరి 25 వరకు
దరఖాస్తుల్లో తప్పుల సవరణ	జనవరి 27 నుంచి 29 వరకు
అడ్వాన్స్‌డ్ సిటీ ఇన్ఫర్మేషన్ వెల్లడి	మార్చి 4
అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్	మార్చి 7
ప్రవేశ పరీక్షలు	మార్చి 11 నుంచి 28 వరకు
కీపై అభ్యంతరాల స్వీకరణ	ఏప్రిల్ 4

విద్యా - ఉద్యోగ సమాచారం

మే రెండోవారంలో టీఎస్‌ఎంసెట్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : టీఎస్ ఎంసెట్ (ఇంజినీరింగ్, ఫార్మసీ)ను మే రెండో వారంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో విడుదల చేయనున్నారు. బుధవారం సచివాలయంలో ఎంసెట్ సహా పలు వృత్తివిద్యాకోర్సుల ప్రవేశ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ పిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం సమీక్షించగా, ఈ మేరకు ఉన్నత విద్యామండలి అధికారులు అభిప్రాయపడ్డారు. ఎంసెట్ నిర్వహణకు ఎలాంటి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్న అంశంపైనా బుర్రా వెంకటేశం అధికారులను ఆరా తీశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సాధ్యమయ్యే తేదీలపైనా చర్చించారు. జేఈఈ, నీట్ వంటి ఇతర పరీక్షల తేదీలు విడుదలకావడంతో ఆయా తేదీలను మినహాయించి ఎంసెట్‌తోపాటు, ఐసెట్, పీజీఈసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీఈసెట్, ఈసెట్ వంటి పరీక్షల షెడ్యూళ్లను విడుదల చేయనున్నారు.

29, 30న జపాన్ హోటల్ మేనేజ్‌మెంట్ జాబ్స్ భర్తీ

హైదరాబాద్, డిసెంబర్ 27(నమస్తే తెలంగాణ) : జపాన్ దేశానికి చెందిన స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్(ఎస్‌ఎస్‌డబ్ల్యూ) స్కీం కింద హోటల్ మేనేజ్‌మెంట్ ఉద్యోగాలను ఈ నెల 29, 30న భర్తీ చేస్తామని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) తెలిపింది. హైదరాబాద్ మల్లేపల్లి ఐటీఐ కాలేజీలో అభ్యర్థుల ఎంపిక చేస్తామని పేర్కొన్నది. అభ్యర్థులు 22–27ఏండ్ల వయస్సు ఉండి, హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హాస్పిటాలిటీలో తగిన అనుభవం ఉండాలని తెలిపింది. ఎంపికైనవారికి జపనీస్ భాష, నైపుణ్య శిక్షణనిచ్చి జపాన్ పంపించనున్నట్టు టామ్‌కామ్ ఒక ప్రకటనలో తెలిపింది. వేతనం రూ.లక్ష నుంచి 1.5లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నది. ఔత్సాహికులు బయోడేటాతోపాటు విద్యార్హతల సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని సూచించింది.

స్పోర్ట్స్ కోచ్‌ల భర్తీకి దరఖాస్తులు

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): మాడల్ స్పోర్ట్స్ స్కూళ్లలో కోచ్‌ల భర్తీకి అర్హులైన అభ్యర్థులు జనవరి 8లోపు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ వీ సర్వేశ్వర్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలోని కిన్నెరసాని, కంచనపల్లి, కొత్తగూడ స్పోర్ట్స్ స్కూళ్లలో అవుట్‌సోర్సింగ్ విధానంలో కోచ్‌లుగా పనిచేసేందుకు వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఆర్చరీ, అథ్లెటిక్స్ విభాగంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ నుంచి డిప్లొమా చేసిన వారు అర్హులని తెలిపారు. వివరాలకు tstribalwelfare.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ఇన్‌స్పైర్‌కు 2,912 ప్రాజెక్టుల అర్హత

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచనలను వెలికితీసేందుకు నిర్వహించే ఇన్‌స్పైర్ మానక్‌కు తెలంగాణ నుంచి 2,912 ప్రాజెక్టులు అర్హత సాధించాయి. జనవరి 1 నుంచి 18 వరకు ప్రాజెక్టు మాడల్స్‌ను ఇన్‌స్పైర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి సూచించారు. జనవరి 19 నుంచి 25 వరకు జిల్లా స్థాయిలో ఆన్‌లైన్ ప్రదర్శనను నిర్వహించాలని తెలిపారు. జనవరి 26 నుంచి 31 వరకు రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టులను అప్‌లోడ్ చేయాలని, ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు ఆన్‌లైన్‌లో రాష్ట్రస్థాయి ప్రదర్శనను నిర్వహించాలని సూచించారు.

నిశిత రిజిస్ట్రేషన్లు ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : టీచర్లకు శిక్షణ ఇవ్వడానికి ఎస్సీఈఆర్టీ అమలుచేస్తున్న నిశిత రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. 2023– 24 విద్యాసంవత్సరానికి నిశిత 3.0 (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ), నిశిత 4.0 (ఈసీసీఈ) కోర్సుల రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్టు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రాధారెడ్డి తెలిపారు. 2024 మార్చి1లోపు నమోదు చేసుకోవాలని సూచించారు.

పారదర్శకంగా కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): అత్యంత పారదర్శకంగా కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ జరిగిందని తెలంగాణ గవర్నమెంట్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రమబద్ధీకరణలో ముడుపులు ముట్టాయన్న ఆరోపణలను సాంగి రమేశ్, కే విజయ్‌కుమార్, ఈ బ్రిజేశ్ ఖండించారు.

ఉత్తమ అసోసియేట్ ఎడిటర్‌గా సైంటిస్ట్ గిరిబాబు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఉత్తమ అసోసియేట్ ఎడిటర్‌గా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎల్ గిరిబాబు ఎంపికయ్యారు. మెటీరియల్స్ ఫర్ సోలార్ ఎనర్జీపై గిరిబాబు చేసిన అధ్యయనాన్ని ప్రముఖ సోలార్ ఎనర్జీ జర్నల్ గుర్తించింది. సైన్స్ రంగంలోని అధునాతన సాంకేతికతపై విస్తృత ప్రచారం కల్పించేలా ఆయన పరిశోధన చేశారు. గిరిబాబు హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ చేశారు. సెంట్రల్ క్వీన్స్ ల్యాండ్ యూనివర్సిటీ ఆస్ట్రేలియా, జార్జియా స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ హూస్టన్‌లో పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా సేవలు అందించారు.

మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్స్ సంఘం ఆవిర్భావం

హైదరాబాద్, డిసెంబర్27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం నూతనంగా ఏర్పాటైంది. ఓయూ వేదికగా ప్రిన్సిపాల్స్ బుధవారం సమావేశమై కమిటీని ఎన్నుకొన్నారు. సంఘం అధ్యక్షుడిగా విద్యాసాగర్, ప్రధానకార్యదర్శిగా సయ్యద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షుడిగా కే సురేశ్, లావణ్యరెడ్డి, ఆడిట్ సభ్యులుగా పీ సంపత్, నిర్మల, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జిగా వీర్ల మహేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సరిత ఎన్నికయ్యారు.

టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ ఫోరం ఆవిర్భావం

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ సమస్యలపై పోరాడేందుకు బుధవారం హైదరాబాద్‌లో టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ ఫోరం ఆవిర్భవించింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా మామిడి పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా కాంబ్లె విజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా జే పోశెట్టి, కోశాధికారిగా పీ రేవంత్‌లను ఎన్నుకున్నారు.

టీజీవో కార్యవర్గ సమావేశం 31కి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈ నెల 31కి వాయిదా వేసినట్టు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రూప్-2 మళ్లీ వాయిదా

> మొదటిపేజీ తరువాయి...

చేశారు. సగటున ఒక్కో ఉద్యోగానికి 705 మంది పోటీ పడుతున్నారు. తొలుత ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్–2 పరీక్ష నిరహణకు కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. అభ్యర్థుల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు నవంబరు 2, 3 తేదీలకు పరీక్షను రీషెడ్యూల్ చేశారు. నవంబరు 1 నుంచి ఎన్నికల ప్రకియ ప్రారంభంకావడంతో తప్పని పరిస్థితుల్లో రెండోసారి గ్రూప్–2 పరీక్షను వాయిదా వేశారు. జనవరి 6, 7 తేదీల్లో కచ్చితంగా పరీక్ష నిర్వహిస్తారని భావించిన అభ్యర్థులు సీరియస్‌గా ప్రిపేర్ అయ్యారు. మళ్లీ వాయిదా వేస్తూ ఉత్తర్వులు రావడంతో అభ్యర్థులు నిరాశకు లోనయ్యారు.

గురుకుల పోస్టుల భర్తీకి సన్నాహాలు

- మెరిట్ జాబితాలు సిద్ధం
- హైకోర్టు కేసుల నేపథ్యంలో తర్జనభర్జన
- త్వరలోనే స్పష్టతపై ఆశాభావం
- సర్టిఫికెట్ల పరిశీలనకు సన్నాహాలు
- అధికారులకు నేడు ఓరియంటేషన్

హైదరాబాద్, డిసెంబర్27 (నమస్తే తెలంగాణ): ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రభుత్వ గురుకులాల్లోని ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసేందుకు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) కసరత్తు చేస్తున్నది. గత ఆగస్టులోనే రాతపరీక్షలు పూర్తికావడంతో మెరిట్ జాబితాను సిద్ధం చేసింది. ఎంపిక ప్రక్రియ చేపట్టే క్రమంలో ఎన్నికల కోడ్ వచ్చింది. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం పోస్టుల భర్తీపై ట్రిబ్ దృష్టిసారించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో కలిపి తొమ్మిది క్యాటగిరీల్లో 9,210 పోస్టుల భర్తీ ప్రక్రియను కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికలకు ముందే చేపట్టింది. ఇందులో పీజీటీ 1,276, టీజీటీ 4,020, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్ 2,876, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్ 434, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ 275, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ 226, మ్యూజిక్ టీచర్ 124 పోస్టులు ఉన్నాయి. ఆయా పోస్టులకు మొత్తం 6,52,413 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 4,93,727 మంది పరీక్షలకు హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి స్వీకరించిన ఆప్షన్ల ఆధారంగా ఆయా పోస్టుల వారీగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాలను ట్రిబ్ సిద్ధం చేసిం ది. అభ్యర్థులను డెమోకు ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేస్తున్న దశలో హారిజంటల్, వర్టికల్ రిజర్వేషన్ విధానం, గురుకుల ఉద్యోగుల ప్రమోషన్లు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులకు సంబంధించి కోర్టు కేసులు అడ్డంకిగా మారాయి. దీంతో కోర్టు ఆదేశాల కోసం ట్రిబ్ ఎదురుచూస్తున్నది. వారంలో ఆయా అంశాలు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నదని ట్రిబ్ భావిస్తున్నది. కోర్టు కేసులు పరిష్కారమైన వెంటనే ఎక్కడా జాప్యం లేకుండా నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నది. అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన, డెమో నిర్వహణ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మార్గదర్శకాలపై సంబంధిత సిబ్బందికి గురువారం ఒకరోజు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

ఎన్‌ఐఆర్డీపీఆర్‌కు లీడర్‌షిప్ అవార్డు

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్‌ఐఆర్డీపీఆర్)కు డెవలప్‌మెంట్ లీడర్‌షిప్ అవార్డు దక్కింది. ఈ నెల 21న 'అగ్రికల్చర్ టుడే గ్రూపు' ఈ అవార్డు ఇచ్చిందని ఎన్‌ఐఆర్డీపీఆర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. లక్షలాది మంది గ్రామీణుల జీవితాల్లో వెలుగులు నింపినందుకు ఈ అవార్డు లభించినట్టు పేర్కొన్నది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీ సదాశివం ఈ జాతీయ అవార్డుల కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించినట్టు తెలిపింది. ఎన్‌ఐఆర్డీపీఆర్ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధీనంలోని ఓ ప్రధాన సంస్థ. ఆరు దశాబ్దాలుగా గ్రామాల్లో సామాజిక, ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్నది.

నేడు రాష్ర్టానికి అమిత్ షా

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం రాష్ర్టానికి రానున్నారు. మధ్యాహ్నం 1:25 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకొంటారు. అనంతరం నోవాటెల్‌లో రాష్ట్ర బీజేపీ ముఖ్య నేతలతో లంచ్ మీట్ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు భాగ్యలక్ష్మి ఆలయాన్ని దర్శించుకొంటారు. సాయంత్రం 3:50 గంటలకు హైదరాబాద్ కొంగరకలాన్‌లోని కన్వెన్షన్‌కు చేరుకొని బీజేపీ నేతల సమావేశంలో పాల్గొంటారు.

రిటైర్డు ఐఏఎస్ ఇంటిపై ఐపీఎస్ కన్ను

- కిరాయి పేరుతో ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ
- సోదరుడు, అతని భార్యతో కలిసి నకిలీ పత్రాల సృష్టి
- ముగ్గురిని అరెస్టు చేసిన సీసీఎస్

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): నకిలీ పత్రాలు సృష్టించి రిటైర్డు ఐఏఎస్ అధికారి భన్వర్‌లాల్ ఇంటిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారన్న కేసులో తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్ భట్‌తోపాటు అతని సోదరుడు సాంబశివరావు, ఆయన భార్య రూపా డింపుల్‌ను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాల్లో కెళ్తే.. ఉద్యోగ విరమణకు ముందు ఓల్డ్ అల్వాల్‌లో కిరాయి ఇంట్లో నివసించిన భన్వర్‌లాల్‌కు జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్‌లో సొంత ఇల్లు ఉన్నది. ఆ ఇంటిని సాంబశివరావుకు కిరాయికి ఇస్తూ 2014 నవంబర్‌లో ఒప్పందం చేసుకున్నారు. 2019లో ఉద్యోగ విరమణ అనంతరం భన్వర్‌లాల్ కిరాయి ఇంటిని ఖాళీ చేసి, ప్రశాసన్‌నగర్‌లోని సొంత ఇంటిలో నివసించాలని నిశ్చయించుకున్నారు. అందుకోసం ఆ ఇంటిని ఖాళీ చేసి తనకు అప్పగించాలని సాంబశివరావును కోరాడు. త్వరలోనే ఖాళీ చేస్తానని చెప్పిన సాంబశివరావు.. 2020 జనవరి నుంచి కిరాయి కట్టడం మానేశాడు. సాంబశివరావు గురించి భన్వర్‌లాల్ ఆరా తీయడంతో అతని సోదరుడు నవీన్‌కుమార్ భట్ కూడా అదే ఇంటిలో ఉంటున్నట్టు తేలింది. దీంతో తన ఇంటిని ఖాళీ చేస్తారా? లేదా? అంటూ భన్వర్‌లాల్ గట్టిగా మాట్లాడటంతో కిరాయి బకాయి కింద సాంబశివరావు రూ.11.10 లక్షలకు మూడు పోస్టు డెటేడ్ చెక్కులను ఇచ్చాడు. ఆ చెక్కులను భన్వర్‌లాల్ బ్యాంకులో డిపాజిట్ చేయగా.. అవి బౌన్స్ అయ్యాయి. పథకం ప్రకారమే తనను ఇబ్బంది పెడుతున్నారని గుర్తించి కోర్టును ఆశ్రయించిన భన్వర్‌లాల్.. మరోసారి సాంబశివరావుకు ఫోన్‌చేసి ఇల్లు ఖాళీ చేయాలని కోరినా ఫలితం లేకపోయింది. ఆ తర్వాత నకిలీ పత్రాలు సృష్టించిన సాంబశివరావు, నవీన్‌కుమార్.. ఆ ఇంటిని భన్వర్‌లాల్ తమకు 20 ఏండ్లు లీజుకు ఇచ్చారంటూ సివిల్ వివాదాన్ని సృష్టించారు. దీనిపై భన్వర్‌లాల్ తన భార్య మణిలాల్‌తో కలిసి గత నెల 17న అప్పటి సీపీకి ఫిర్యాదు చేయగా, ఈ నెల 22న సాంబశివరావు, రూపా డింపుల్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. బుధవారం నవీన్‌కుమార్‌ను సీసీఎస్‌కు పిలిపించి విచారణ జరిపారు. అనంతరం ఆయనకు నోటీసులు జారీ చేశారు.

ఆది నుంచీ వివాదాస్పదుడే

నవీన్‌కుమార్ గతంలో ఏపీలోని పార్వతీపురం, రంపచోడవరం, విజయనగరం, తూర్పు గోదావరి, తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో పనిచేసినప్పుడు పలు వివాదాల్లో చిక్కుకున్నాడు. ప్రభుత్వ వాహనాలను సొంత పనులకు వాడుకోవడం, కిందిస్థాయి సిబ్బందిని వేధించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడంలాంటి ఆరోపణలతో సస్పెన్షన్‌కు, బదిలీలకు గురయ్యాడు.

ఇంటర్ అడ్మిషన్లు క్లోజ్!

> మొదటిపేజీ తరువాయి...

తర్వాత ఇంటర్‌బోర్డు ప్రవేశాల నోటిఫికేషన్‌ను జారీచేస్తుంది. అప్పుడు ఫస్టియర్ కోర్సుల్లో విద్యార్థులకు ప్రవేశాలకు కల్పిస్తారు. కానీ ఇది పేరుకు మాత్రమే జరిగే తంతు. కానీ కార్పొరేట్ కాలేజీలు ముందుగానే అడ్మిషన్లు పూర్తిచేసుకొంటున్నాయి. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం. కానీ ఇంటర్‌విద్య అధికారుల పర్యవేక్షణలోపం.. కాలేజీలను అదుపుచేసే పరిస్థితి లేకపోవడంతో ఇలా జరుగుతున్నదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

పరిస్థితి ఇలా.

- బైపీసీ (నీట్)కి దిల్‌సుఖ్‌నగర్ పరిసర ప్రాంతాలు, ఉప్పల్‌లోని కొన్ని క్యాంపస్‌ల్లో సీట్లు ఇప్పటికే నిండిపోయాయి.
- పలు కాలేజీల్లో అడ్వాన్స్ బుకింగ్ కోసం తల్లిదండ్రుల నుంచి రూ. 3వేల నుంచి రూ.11 వేల మధ్యలో టోకెన్ అడ్వాన్స్ కట్టించుకొంటున్నారు.
- ఓ అబ్బాయి తల్లిదండ్రులు బైపీసీ + నీట్ కోచింగ్ కోసం వెళితే మియాపూర్ రెండు బ్రాంచీలు సీట్లు ఖాళీ లేవన్న సమాచారం తెలుసుకొని వెనుదిరిగారు.
- సెంట్రల్ క్యాంపస్‌లు పేరొందిన మాదాపూర్‌లో అన్ని కార్పొరేట్ క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ బుకింగ్స్‌తో సీట్లు నిండాయి.
- ఎంపీసీ (జేఈఈ) శిక్షణ టాప్ బ్రాంచీలుగా పేరొందిన నల్లకుంట, విద్యానగర్ పరిసర ప్రాంతాల్లోని కాలేజీలను సంప్రదిస్తే సీట్లు లేవన్న సమాచారమే వినబడుతున్నది.
- మియాపూర్ పరిసర ప్రాంతాల్లో కాలేజీల్లో జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ కోచింగ్ బ్రాంచీల్లో సీట్లు నిండిపోయాయి.

ఆన్‌లైన్ అడ్మిషన్లే పరిష్కారం

ఈ అక్రమ దందాకు ఇంటర్‌లో ఆన్‌లైన్ అడ్మిషన్లే పరిష్కారమన్న వాదనలు న్నాయి. ఇప్పటికే 'దోస్త్' ద్వారా డిగ్రీ కోర్సుల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లను విజయవంతంగా చేపడుతున్నారు. ఎంసెట్ సహా అనేక వృత్తివిద్యాకోర్సుల్లో సీట్ల భర్తీని ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తున్నారు. ఏపీలో ఆన్‌లైన్ అడ్మిషన్ల చేపట్టేందుకు ఇంటర్ బోర్డు ప్రయత్నాలు సాగించారు. మన దగ్గర కూడా ఇదే తరహాలో ఇంటర్‌లోనూ ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు చేపట్టడం ద్వారా దందాను అరికట్టగలమని నిపుణులు సూచిస్తున్నారు. ఫీజుల దందాను అదుపు చేయవచ్చంటున్నారు.

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

- ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్న షెడ్యూల్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. 2024 ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ప్రీ ఫైనల్ ఎగ్జామ్ జనవరిలో, ఫిబ్రవరి 1న ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇంటర్మీడియట్ బోర్డు రూపొందించిన ఈ ప్రతిపాదనలకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పరీక్షల షెడ్యూల్‌ను ఒకట్రెండు రోజుల్లో ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేయనున్నది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఒకరోజు ఫస్టియర్ వారికి, మరోరోజు సెకండియర్ వారికి పరీక్షలను నిర్వహిస్తారు. ఈ ఏడాది తొలిసారి ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ పేపర్‌ను 80 మార్కులకే కుదించారు. వార్షిక పరీక్షలు, ప్రాక్టికల్స్, ఇంటర్నల్స్‌తో కూడిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేయనున్నారు.

మార్చి 18 నుంచి ఎస్సెస్సీ పరీక్షలు!

పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌పైనా అధికారులు కసరత్తు చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. మార్చి 18 నుంచి నిర్వహించే అవకాశాలున్నాయి. మొత్తం ఏడు రోజుల పాటు పరీక్షలను నిర్వహించనుండగా, మార్చి నాలుగు వారంలో పరీక్షలు ముగియనున్నాయి.

కోర్టుకు కలెక్టర్, కమిషనర్ హాజరు

హైదరాబాద్, డిసెంబర్ 27(నమస్తే తెలంగాణ): హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని చెరువుల ఆక్రమణల తొలగింపు, ఇతర అంశాలపై తామిచ్చిన ఉత్తర్వులు అమలు చేయకపోవడానికి కారణాలు వివరించాలన్న గత ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ కలెక్టర్ డీ అనుదీప్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ బుధవారం హైకోర్టు విచారణకు హాజరయ్యారు. హాజరు మినహాయింపు కోరుతూ రంగారెడ్డి కలెక్టర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఇందుకు అనుమతిచ్చిన హైకోర్టు వచ్చే నెల 22న తదుపరి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

10 నెలల్లో 206 ఎన్‌బీడబ్ల్యూలు క్లియర్

- సీఐడీ ఏడీజీగా తనదైన మార్క్

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): క్రైం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)కి చెందిన కోర్టు మానిటరింగ్ సిస్టం (సీఎంఎస్) విభాగం 10 నెలల్లో 206 నాన్‌బెయిలబుల్ వారెంట్ కేసులను క్లియర్ చేసింది. సీఐడీ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు ఈ విషయాలు బుధవారం తెలిపారు. సీఐడీ ఏడీజీగా పని చేసిన మహేశ్ భగవత్ బెయిలబుల్ వారెంట్ల కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఎస్పీ రాంరెడ్డితో 'స్పెషల్ ఎగ్జిక్యూషన్ టీం'ను ఏర్పాటు చేశారు. దాదాపు 36 ఏండ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించారు. సీఎంఎస్ విభాగం 206 కేసులను ఈ ఏడాది డీల్ చేయగా, 30 కేసుల్లో నిందితులను కోర్టులో హాజరుపర్చింది. మరో 20 మంది తామంతటతామే కోర్టులో లొంగిపోయారు. మిగతా 156 కేసుల్లో నిందితులు చనిపోవడం, పూర్తిగా అడ్రస్ మార్చుకోవడం వంటి కారణాలతో వాటిని క్లోజ్ చేసినట్టు తెలిసింది. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల్లో మరో ముగ్గురిని అరెస్టు చేశారు.

ఆల్ప్రజోలం తయారీదారుల అరెస్టు

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): నిషేధిత ఆల్ప్రజోలం డ్రగ్‌ను తయారు చేస్తున్న వ్యక్తులను తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ న్యాబ్) అధికారులు బుధవారం అరెస్టు చేశారు. రెండు వేర్వేరు కేసుల్లో సుమారు రూ.1.77 కోట్ల విలువైన ఆల్ప్రజోలం డ్రగ్‌తోపాటు రూ.11.7 కోట్ల ముడి పదార్థాలు, ల్యాబ్ పరికరాలు, పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిపారు.

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం రేపటి నుండి దేవి 70 ఎంఎం ఎ/సి-ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌కు మార్చబడును

ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.30,6.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 1.20,8.00

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.45,6.20PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 4.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.30,7.20PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.25,7.50PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 1.25,7.55PM
PVR గలేరియా -పంజాగుట్ట 1.00,7.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25,7.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.25,7.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 12.30,7.20PM
PVR ATRIUM - గచ్చిబౌలి 12.30,7.20PM
PVR ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 1.00PM
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 12.40,4.05
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 9.10,4.50PM
Cinépolis డి.యస్.ఎల్ - ఉప్పల్ 9.15,12.15,7.50
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.40,7.50PM
Cinépolis సుధ 70 ఎ/సి - శాలిబండ 1.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.50,7.25
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.15,10.40PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 3.50,10.40PM
INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 11.35,6.45PM
INOX అశోక మాల్ - వై.జంక్షన్ 7.45PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.00,11.00PM
మీరజ్ - ఐడిపిఎల్ 1.00,11.00PM
మీరజ్ చందానగర్ 1.00,11.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 5.00,8.00
AMR ఎఎంఆర్ -మౌలాలి 1.15,4.30PM
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.15,7.35
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.15,4.15,7.35
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,6.15,9.30
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.15,4.55
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.15,4.10,7.15,10.35
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15,1.20,7.20
GPR జిపిఆర్ -కూకట్‌పల్లి 8.00,11.15
సినీప్లానెట్ - కొంపల్లి 10.20,1.10,7.40
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.35,12.40,7.35,10.40
ఎఎఎ - అమీర్‌పేట్ 1.00,7.25
PLATINUM గచ్చిబౌలి 11.00,7.00,10.55
JP చందానగర్ 10.15,1.30,4.10,10.35

జెమిని 70 ఎ/సి - వరంగల్ | పివిఆర్‌యస్2 - వరంగల్ | ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ | ముకుంద్ - మహబూబాబాద్ | వినోద 70 ఎ/సి - ఖమ్మం | ఏషియన్ మహేశ్వరి - కొత్తగూడెం | సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్ | SVC ప్రతిమ - కరీంనగర్ | ASIAN ముక్త శ్రీనివాస - కరీంనగర్ | VLS శ్రీరామ - జగిత్యాల
ఏడివి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్ | SVC మల్టీప్లెక్స్ - గద్వాల్ | ఏషియన్ తిరుమల - నల్గొండ | శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | SVC జెమిని - మంచిర్యాల | SVC దేవి ఎ/సి - నిజామాబాద్ | గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ జెపి ఎ/సి - ఆర్మూర్ | రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్ | ఏషియన్ వెంకటేశ్వర - సిద్ధిపేట్ | శ్రీనివాస 70 ఎ/సి - చొప్పదండి | ప్రియా 35 ఎ/సి - కామారెడ్డి | శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి | శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని | పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్ | విక్రోస్ కాంప్లెక్స్- మిర్యాలగూడ

BLOCKBUSTER FAMILY ENTERTAINMENT



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI
DEVI 70MM RTC X ROAD | PRASADS MULTIPLEX NTR GARDENS | PRASAD LARGE SCREEN
PVR-INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI | TIVOLI SECUNDERABAD
ASIAN: VAISHNAVI - R. C. PURAM | CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | SIVA GANGA - DSKN | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | SHA SHENSHA - HMT CHINTAL | SWAPNA - KATEDAN | MUKTA CINEMAS A2 MJR CINEMAS | CINETOWN INDRA NAGENDRA COMPLEX - KHARMANGHAT
GACHHIBOWLI | AMEERPET | AAA CINEMAS AMEERPET | AMR MALL MOULALI | L. B. NAGAR
INIARA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA | J PRASAD MADINAGUDA | TALLURI ECIL X ROAD | TARAKARAMA KACHIGUDA
PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | YADAGIRI SANTOSH NAGAR | SAI RAJA MUSHEERABAD | VIMAL THEATRE BALANAGAR
SREE RAMANA 35MM AMBEERPET | LAXMI TALKIES SHAMSHABAD | SRI LAXMI KALA MANDIR ALWAL | VIJETHA BORABANDA
PVR S2 CINEMAS {Warangal} | GEMINI CINEMA {Warangal} | ASIAN SRIDEVI MULTIPLEX {Hanamkonda, Warangal} | ASIAN USHA PRASAD {Nizamabad} | PVR VENU MALL {Nizamabad} | NATRAJ THEATRE {Nizamabad} | SRI KRISHNA THEATRE {Mahaboobnagar} | AVD MULTIPLEX {Mahaboobnagar} | SVC VENKATESHWARA {Gadwel} | ASIAN SAI RAM {Khammam} | MAHESHWARI THEATRE {Adilabad} | SVC GEMINI Manchiriyal} | ASIAN TIRUMALA MULITPLEX {Suryapet} | MUKTA A2 CINEMAS SRINIVASA {Karimnagar} | SVC PRATHIMA {Karimnagar} | N CINEMAS {Sangareddy} | CINEMAX {Zaheerabad} | PVR CINEMAS {Armoor} | ASIAN LAKSHMI {Tandur} | SAILAJA THEATRE {Vikarabad} | SRI SEETHARAMA {Yellandu} | MIRAJ CINEMAS {Gulbarga} | INOX ORCHID MALL {Gulbarga} | INDRA CINEMAS SAPNA MALL {Bidar} | MOINUDDIN THEATRE {Gangawathi} | MIRAJ CINEMAS {Raichur} | PADMANABHA THEATRE {Raichur} | BHAVANI CINEMA {Shahapur}.



Cinépolis మంజీర - కూకట్‌పల్లి 10.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.20PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.10PM
GPR కూకట్‌పల్లి 4.05PM
సినీప్లానెట్ - కొంపల్లి 4.05
ఎఎఎ - అమీర్‌పేట్ 4.00
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.30
JP జెపి - చందానగర్ 7.05

హిందీ వెర్షన్

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 4.35,11.20PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 3.30PM
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.35PM
PVR ఇన్‌ఆర్బిట్ ఎ/సి - మాదాపూర్ 11.05PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.15,7.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.20,11.05PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 12.45,11.05PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 11.05PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి 4.15PM
PVR ఐకాన్ ఎ/సి- హైటెక్ సిటీ 10.35PM
PVR ATRIUM-గచ్చిబౌలి 10.35PM
PVR ఎస్2 సినిమాస్ - మల్లాపూర్ 4.15PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 12.50,11.15
Cinépolis DSL ఎ/సి - ఉప్పల్ 9.20,3.55
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 8.45,3.55PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 4.20PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 7.05PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 6.20PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.15PM
INOX ఎం.పి. ఎ/సి - కాచిగూడ 12.25PM
INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 2.45PM
INOX అశోక మాల్ - వై.జంక్షన్ 1.00PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 4.15PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 4.15PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 9.40,4.15,11.00PM
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 3.45PM
PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00,10.00PM